మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

### మాదారి భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కోసం

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

### వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే 22 ప్రభాతవార్త :** భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి ఉత్సవాలను బుధవారం ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున అధికారికంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, సంఘ నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాచారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని , విద్య ద్వారానే దళితుల -మిగతా2లో..

భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## ధాన్యం కొనుగోళ్లల్లో జాప్యం ఉండొద్దు

- కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి
- ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్, ప్రత్యేక అధికారి శృతి ఓజా

అధికారులతో మాట్లాడుతున్న విద్యాశాఖ కార్యదర్శి శృతి ఓజా కలెక్టర్ సంతోష్ ,డిఎం విమల

**గద్వాల్ ప్రతినిధి, మే 22 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న దాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా ప్రత్యేక అధికారిని, ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ శృతి ఓజా అధికారులకు సూచించారు. బుధవారం గద్వాల్ మండలం బీరెల్లి, లత్తిపురం గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బి.యం. సంతోష్‌తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోల కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. డాటా ఎంట్రీ పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ రైతులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 70కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది, ప్రస్తుతం 10కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని తెలిపారు ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మెదులుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న శృతి ఓజా కలెక్టర్

# కొత్త నోట్‌బుక్స్ వచ్చేశాయ్..

- సీఎం రేవంత్‌రెడ్డి ఫోటోతో పుస్తకాలు ప్రింట్
- ఇప్పటికే జిల్లాలకు చేరిన రాత పుస్తకాలు
- సర్కారు బడుల బలోపేతమే లక్ష్యం
- జూన్12 నుంచి ప్రారంభం కానున్న నూతన విద్యాసంవత్సరం

| జిల్లా | పాఠశాలలు | విద్యార్థులు |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 854 | 71,689 |
| నాగర్‌కర్నూల్ | 848 | 61,656 |
| జోగులాంబ | 472 | 65,635 |
| వనపర్తి | 537 | 42,841 |
| నారాయణపేట | 511 | 59,870 |

జడ్పర్లకు చేరిన నోట్ పుస్తకాలను పరిశీలిస్తున్న ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో మంజులాదేవి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 22, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సర్కారు కృషి చేస్తున్నది. పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీల్లో వీసీల నియామకం వరకు అన్ని అంశాల్లో ప్రత్యేక కార్యాచరణతో ముందుకుసాగుతున్నది. ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి కూడా ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేయగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షలు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రెండు యూనిఫాంలు అందజేయడంతోపాటు మధ్యాహ్న భోజనం అందజేసి డ్రాప్ అవుట్స్‌ను నియంత్రిస్తున్నది. ఇప్పటికే పాఠ్య పుస్తకాల పంపిణీతోపాటు రాత పుస్తకాల పంపిణీ కి చర్యలు తీసుకుంటున్నది.




సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోతో ప్రింట్ అయిన నోట్ పుస్తకాలు

మహబూబ్‌నగర్ జిల్లాకు చేరిన రాతపుస్తకాలు

గతంలో మాదిరిగానే 6వ తరగతి నుంచి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నది.

**మండలాలకు చేరుతున్న రాతపుస్తకాలు..**

1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు వర్క్ బుక్కులు, 6నుంచి 10వ తరగతి వరకు రాత పుస్తకాలు అందించనున్నారు. ఉమ్మడి జిల్లాలో కస్తూర్బాలు, గురుకులాలు, మోడల్ పాఠశాలలు, అర్బన్ పాఠశాలలు కలిపి 3వేల200కుపైగా ఉన్నాయి. ఇందులో సుమారు 3లక్షలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి తరగతుల వారీగా ఒక్కో విద్యార్థికి 5నుంచి 11వరకు పుస్తకాలు అందించనున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5నుంచి పదో తరగతి విద్యార్థులకు 6 సుమారు 18లక్షల పుస్తకాలు అవసరం ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు 3,75,304 నోట్‌బుక్స్ అవసరం ఉండగా బుధవారం వరకు 1,90,000 పుస్తకాలు చేరుకున్నాయి. దీంతో ఆయా మండల కేంద్రాలకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో నోట్ బుక్స్ పంపిణీ ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ పరిశీలిస్తున్నారు. ఇవే కాకుండా అమ్మ ఆదర్శ పాఠశాలలతో పేరుతో సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు నడుం బిగించింది. కనీస అవసరాలైన టాయిలెట్, నీటి వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నది.

**ఎమ్మెల్యే 'యెన్నం' ఆధ్వర్యంలో డిజిటల్ పుస్తకాలు..**

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి విద్యాభివృద్ధికి కంకణబద్ధులయ్యారు. పదో తరగతి విద్యార్థులకు మరింత సులువుగా పాఠ్యాంశాలు బోధపడాలని డిజిటల్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రతి ప్రభుత్వ విద్యార్థి ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించాలనే మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టారు. డిజిటల్ పుస్తకాలతో ఎంతో మేలు జరిగిందని తాము ఫోన్ ద్వారా విన్న క్లాస్‌లు పరీక్షలో చాలా ఉపయోగపడ్డాయని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఏదైనా పాఠం సరిగా వినకపోవడం, ఆరోజు పాఠశాలకు గైర్హాజరు కావడంతో వినని పాఠాలను ఫోన్ ద్వారా స్కాన్ చేసి వినవచ్చు. విద్యా మనోవిజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం వింటే కొంత మేరకు గుర్తుంటుంది, చూస్తే కొంత వరకు గుర్తుంటది, చూసి వింటే ఇంకా ఎక్కవ గుర్తుంటది. ఇదే గుర్తించిన విద్యావేత్తలు డిజిటల్ క్లాసులకు శ్రీకారం చుట్టారు.

### మండలాలకు పంపిణీ చేస్తున్నాం..

ప్రతి ఏడాది లాగే కొత్త నోట్ పుస్తకాలు వచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి మొత్తం 3,75,304 పుస్తకాలు రానున్నాయి. ఇందులో లక్షా 90వేల పుస్తకాలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయి. రోజూ కొన్ని పుస్తకాలు వస్తున్నాయి. జూన్‌మొదటి వారంలోపు మొత్తం పుస్తకాలు చేరుకుంటాయి. పుస్తకాలను మండలాల వారీగా డిస్ట్రిబ్యూషన్ చేపట్టాం. ఉచిత రాత పుస్తకాల పంపిణీ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికభారం తప్పుతుంది.

**– దుంకుడు శ్రీనివాస్, ఏఎంవో, మహబూబ్‌నగర్**

# ప్రాణాలు తీసిన భూతగాదాలు

మృతి చెందిన తల్లికూతురు (ఫైల్)

### పురుగుల మందు సేవించి తల్లీకూతురు ఆత్మహత్య

**అలంపూర్ మే 22 ప్రభాతవార్త :** భూతగాదాలు, కుటుంబ కలహాలు ఓ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. ఈ ఘటన జోగుంఠాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని ఏ-బుడిదపాడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏ-బుడిదపాడు గ్రామానికి చెందిన మాల నరసింహులు తన భార్య వరలక్ష్మి (39), కూతురు అనురాధ(18) భూతగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగారు. ఈ ఘటనలో వరలక్ష్మి, అనురాధ పరిస్థితి విషమించడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స -మిగతా2లో..

# సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

- వలంటీర్ల నియామకాల ప్రతిపాదనలు పంపండి
- ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి
- సమన్వయంతో పని చేయాలి
- జడ్పి సర్వ సభ్య సమావేశంలో చైర్‌పర్సన్ సరిత ఆదేశం

మాట్లాడుతున్న జడ్పి చైర్‌పర్సన్ సరిత

**గద్వాల ప్రతినిధి, మే 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులకు సకాలంలో పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ సరిత అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాలలోని పాత ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో జడ్పీచైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఎజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు. శాఖల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి మాట్లాడారు పలువురు జడ్పిటీసీలు తమ మండలాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు వివరించారు ఇందులోని ప్రధాన అంశాలపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ సదరమ్ ధ్రువపత్రాలు పొందేందుకు స్లాట్ బుకింగ్ సమయాన్ని పెంచేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వర్షాకాలం ప్రారంభం కాగానే హరితహారంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా టిఆర్టి ద్వారా కొత్త టీచర్ల నియామకం చేపట్టే వరకు వాలంటీర్ల నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు సమయానికి విధులకు రావాలని వివిధ టెస్టులు బయటకు రాయకుండా అందుబాటులో ఉన్న ల్యాబ్ లోనే చేయాలన్నారు. అక్కడ ఏమైనా సమస్యలుంటే పరిస్కరించుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పారిశుధ్య పనులను చేపట్టి రోగాలు వ్యాపించకుండా అవసరమైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఐజ నుంచి మేడికొండ వరకు ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణం పూర్తి చేయాలని, ఐజ పట్టణంలోని వంతెన పనులు కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ వాడకం పెరుగుతోందని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ సరోజమ్మ, జిల్లా పరిషత్ సీఈవో కాంతమ్మ, పలువురు జడ్పిటిసిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు, సభ్యులు

# నీటి ఎద్దడి రానీయొద్దు

- అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 33 పాఠశాలలు ఎంపిక
- అచ్చంపేట ఏరియా దవాఖానకు 15 ఐసియు బెడ్లు మంజూరు
- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపి రాములు, ఎమ్మెల్యే వంశీకృష్ణ

మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రాములు

**ఉప్పునుంతల, మే 22 ప్రభాతవార్త :** వర్షాలు వచ్చే వరకు గ్రామాలలో మంచినీటి తీవ్రత తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. బుధవారం ఎంపిపి అరుణ నర్సింహారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని రంగాల్లో ఆదుకోవడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అందించే ఫలాలను అందజేస్తూ పేద ప్రజలను ఆదుకోవాలని వారు సూచించారు. విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసి అన్నిరంగాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు మండలంలో 33 పాఠశాలలను ఎంపిక చేసి 63 లక్షలు మంజూరు చేయడం జరిగిందని పిఆర్ఎఈ సందీప్‌రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. పార్లమెంట్ సాధారణ ఎన్నికలకు ముందు ఒక పాఠశాలకు 25 వేల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఆ పాఠశాల హెచ్ఎం, గ్రామ సమైక్య అధ్యక్షురాలు పేరిట నిధులు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ గుర్తు చేశారు. 25 వేల రూపాయలతో పాఠశాలలకు తాత్కాలికమైన మరమ్మతులు చేపట్టాలని నిధులు కేటాయించడం జరిగిందని, ఏఏ పాఠశాలలో ఏం పనులు చేశారో చెప్పాలని సంబంధిత విద్యాశాఖ, పంచాయతీరాజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు మంజూరైన నిధులతో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం,అదనపు గదులు, వంట గదులు నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో పారిశుధ్యం, పరిశుభ్రత చేపట్టేందుకు ఎన్నారైల సహకారం తీసుకుని అచ్చంపేట నియోజకవర్గానికి భారీగా నిధులు సేకరించే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో వచ్చేనెల 5,6 తేదీలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఆపరేషన్లు చేసే ప్రక్రియను నిర్వహిస్తున్నామని నియోజకవర్గ ప్రజలు సహకరించాలని, పేదవారికి చేపట్టే ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో వైద్య విధాన పరిషత్ పరిధిలో నడుస్తున్న 30 పడకల ఆసుపత్రిలో సిబ్బంది లేక ప్రాథమిక ఆరోగ్య శాఖ పరిధిలోని కొనసాగుతుందని వైద్యాధికారి డా. బిక్కులాల్ సమావేశంలో వివరించారు. త్వరలోనే ఆసుపత్రిలో సిబ్బందిని నియమించే ప్రక్రయ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సభ్యులకు హామీ ఇచ్చారు. అచ్చంపేటలో అధునాతనమైన సౌకర్యాలతో మార్చురీ ఏర్పాటు చేసి 24 గంటల పాటు మృతదేహాలను మార్చురీలో భద్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో 15 ఐసియు బెడ్లు మంజూరయ్యాయని తెలిపారు. వెల్టూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగారెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే వెల్టూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి తారతమ్యం లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటివరకు ఐదు కొనుగోలు కేంద్రాల్లో 54 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఐకెపి ఎపిఎం సైదులు వివరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ఉన్న చెరువుల పూడికతీత కార్యక్రమం చేపడుతున్నట్లు ఏపిఓ సుదర్శన్‌గౌడ్ వివరించారు. అదే విధంగా పంచాయతీరాజ్ -మిగతా3లో..

## ఎల్.ఓ.సీని అందజేసిన జిల్లెల ఆదిత్యరెడ్డి

**పెబ్బేరు మే 22 ప్రభాతవార్త :** మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాద్ హాస్పిటల్లో గుండె సంబంధిత శాస్త్ర చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం రూ.2.30లక్షల ఎల్.ఓ.సి ని బుధవారం ఏ.ఐ.పీ.సీ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్.ఓ.సి ఇప్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఇప్పించేందుకు కృషి చేసిన ఏ.ఐ.పీ.సీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్యరెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బిచ్చిపల్లి నాగరాజుగౌడ్, ఆశన్న నాయుడు, బున్యదిపురం నరేందర్, సురేందర్ రెడ్డి, తిరుపతయ్య , గుర్రం గడ్డ రాజు రెడ్డి, వెంకట్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, శివప్రసాద్ గౌడ్, రవికిరణ్ , వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, రమేష్, దివాకర్, దిలీప్, నవీన్, బాలరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన భూతగాదాలు

(మొదటి పేజీ తరువాయి)

అందేలోపే ఇద్దరు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మాల నరసింహులు మాత్రం ఆత్మహత్య చేసుకోవాలని భావించినా పురుగుల మందు తాగడానికి భయపడ్డాడు. అయితే తన కళ్ళ ముందే భార్య, కూతురు చనిపోవడంతో కుప్ప కూలిపోయాడు. గత కొన్ని రోజులుగా అన్నదమ్ములకు మధ్య భూ తగాదాలు ఉన్నాయి ఎన్నో సార్లు ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకోవడం గొడవలు చేసుకున్నట్లు తెలిసింది అయితే, కొడుకు చదువు పెళ్లి కోసం చాలా ఇబ్బందులు గురవుతున్నామని తమకు వారసత్వం కింద ఇచ్చిన భూములు సీలింగ్ ఉండడంతో ఎవరు కొనడం లేదని భావించి ఎన్నోసార్లు అన్నదమ్ములతో మాల నర్సింహులు ప్రాదేయపడ్డాడు. తన కుటుంబానికి ఎవరూ సహకరించడం లేదని భావించి మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి చనిపోవాలని పురుగుల మందు సేవించాడు. ఈ ఘటనలో తల్లి కుతూరు మృతి చెందారు. కొడుకు హైదరాబాద్‌లో చదువుకుంటున్నట్లు తెలిసింది.

## మాదారి భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలో అస్పృశ్యత , అంటరానితనం పై అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి , వెట్టిచాకిరి తెలిపారు. వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషిచేశారని తెలిపారు. ఆది ఆంధ్ర సభ నిర్వహించి దళితులను, అణగారిన వర్గాల ప్రజలకు చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ సూచించిన బాటలో పయనించిన జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి , సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకుడు రాజారాం ప్రకాశ తన చక్కటి పాట ద్వారా భాగ్యరెడ్డి వర్మ జీవిత కథను వివరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నుషిత, జిల్లా అధికారులు, సంఘం నాయకులు గంధం నాగరాజు, గిరిరాజా చారి, టి. వెంకటస్వామి కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## గుండెపోటుతో ఆలయ ప్రధాన అర్చకుడు మృతి

**చిన్నచింతకుంట,మే 22 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానం ప్రధాన అర్చకులు వెంకటేశ్వరచార్యులు (62) బుధవారం కురుమూర్తి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈయన 1995 నుంచి శ్రీ కురుమూర్తి దేవస్థాన ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. హఠాత్తుగా గుండెపోటుకు గురి కావడంతో ఆయన కన్నుమూశారు. దేవస్థానం తరపున ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు అంత్య క్రియలు పాల్గొన్నారు.

## శ్రీ రామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

**లింగాల,మే 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ధారారం గ్రామంలో బుధవారం భక్తులు, గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని శ్రీ రామాంజనేయ ఆలయం నిర్మించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు, భక్తులు అర్చనలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాసులు, శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నూకల శంకర్‌బాబు, శ్రీశైలంగౌడ్, మాంగ్యనాయక్, గాడ్డుల నాగయ్య, వినోద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మాజీ ఎంపి మంద జగన్నాథంకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఇటిక్యాల,మే 22 ప్రభాతవార్త :** మాజీ ఢిల్లీ అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మాజీ ఎంపి మంద జగన్నాథం బుధవారం జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో ఉన్న ఆయన నివాసంలో ఇటిక్యాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకుడు పల్లెపాడు శంకర్‌రెడ్డి, గిడ్డారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, అంజి, బొట్టు వీరన్న, ఏకాంత్ తదితరులు ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మరికొందరు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## సఖి కేంద్రంను సందర్శించిన శిశు సంక్షేమా అధికారి

**వనపర్తి ప్రతినిధి మే 22 ప్రభాతవార్త :** వనపర్తి కేంద్రంలోని సఖి కేంద్రాన్ని బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమధికారి జి.లక్ష్మి భాయి సందర్శించారు. ఈ సందర్భంగా ఆ కేంద్రంలోని వివిధ దస్త్రాలను ఆమె పరిశీలించారు. సఖి కేంద్రానికి వచ్చే కొందరు బాధితులతో ఆమె మాట్లాడి వారికి అందుతున్న వసతులు సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సిడిపిఓ లక్ష్మమ్మ, వనపర్తి మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, ఐసిడిఎస్ పర్యవేక్షణధికారిణి జ్యోతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, డిడబ్ల్యూ కార్యాలయ సీనియర్ అసిస్టేంట్ రాఘవేంద్ర చారీ, సఖీ కేంద్రం ఇంప్లీమెంటింగ్ ఏజెన్సీ, ఆర్‌డిఎస్ సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ , సఖి సంస్థ కార్య నిర్వహకురాలు ఎం కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద దార్శనికథతో

# ఏకల్ అభియాన్ పాఠశాలలు..

### జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి..

**గద్వాల ప్రతినధి మే 22 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద దార్శనికథతో 1989 లో ఏకల్ అభియాన్ పాఠశాలలు ప్రారంభమయ్యాయని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ అయ్యప్ప గుడి వెనక ఉన్న ఏకల్ అభియాన్ సత్సంగ్ సాధక్ వర్గ కార్యక్రమానికి బిజెపి దార్శనికథతో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వామి వివేకానంద దార్శనికతతో 1989 లో ఏర్పాటైన ఏకల్ అభియాన్, మారుమూల అటవీ ప్రాంతాల్లో పాఠశాలలను నెలకొల్పడం ద్వారా దేశ నిర్మాణానికి కృషి చేస్తోందన్నారు. ఈ సంస్థ 102,052 పాఠశాలలను విజయ వంతంగా ఏర్పాటు చేసింది ప్రాథమిక విధ్య, ఆరోగ్య విద్య, క్యారెక్టర్ ఎడ్యుకేషన్ , అవగాహన విద్య అభివృద్ధి విద్యను అందించడం ద్వారా భారతదేశం అంతటా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఏకల్ అభియాన్ స్కూల్ గ్రామీణ గిరిజన గ్రామాల్లో విద్యను వారి ఇంటి వద్దకు తీసుకెళ్లడం ద్వారా పేద ప్లిలలకు ప్రాథమిక విద్యను అందిస్తుంది మారుమూల గ్రామలలోని పిల్లలకు ప్రాథమిక విద్యను అందించడం వలన వారు తదుపరి ఉన్నత విద్యను పొందగలుగుతారని అన్నారు. కొంతమంది పిల్లలు ఏకాలం వల్ల ముందుకు వెళ్లలేకపోయినా ప్రాథమిక విద్యాచదవడం రాయడం గణిత శాస్త్రం , పరిశుభ్రత స్థానిక క్రీడలు నైతిక విలువలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం వల్ల మేరుగైనా జీవితాన్ని గడపడానికి తగిన విధంగా సన్నద్ధం చేస్తారని అన్నారు. ఏకల్ పాఠశాల నిర్వహించబడుతున్న ప్రతి పాఠశాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం సంవత్సరానికి రెండు సార్లు ఉచిత మందులతో గ్రామీణ వర్గాలకు వివిధ నైపుణ్య వైద్యం సేవలందించడం రెండు నుండి పది సంవత్సరాల వయసు గల పిల్లలతో రక్తహీనతను నిర్మూలించడానికి ఒక ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టింది ఈ కార్యక్రమంలో రాఘవాచారి, శ్రీధర్, రామకృష్ణ, బసవరాజు , తిరుమలరావు, సుమలత, ఎల్లూరి రామ్మోమన్, సత్యవాణి తదితరులు ఉన్నారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

## శ్రీ కాళికాదేవి తుల్జాభవాని మాత ప్రత్యేక పూజలు

### పాల్గొన్న బిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి

**రాజాపూర్,మే 22 ప్రభాతవార్త :** శ్రీ కాళికదేవి తుల్జాభవాని మాత ప్రత్యేక పూజలు గిరిజనుల్లో ఉన్న భక్తిభావం, వారి సంప్రదాయాలు తనకెంతో నచ్చాయని బిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి రాజాపూర్ మండల పరిధిలోని కొర్రతండా గ్రామపంచాయతీలో గల బదిలీ తండాలో నిర్వహించిన శ్రీ కాళికాదేవి, తుల్జాభవాని మాత ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమన్యురెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్, బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అన్నారు. స్థిరనివాసం ఆవశ్యకతను తెలిపి, బంజారా జాతిని మూఢనమ్మకాల నుంచి హింసా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని బంజారాల గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ హితోపదేశం చేసి గిరిజనుల్లో భక్తిభావాన్ని పెంపొందించేందుకు కృషి చేశారన్నారు. అంతకు ముందు అమ్మవార్ల ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరైన అభిమన్యురెడ్డికి తెలియజేశారు. అమ్మవార్ల పూజ కార్యక్రమాలకు ఆహ్వానించగానే విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందని పలువురు గిరిజనులు అభిమన్యురెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అమ్మవార్ల పూజ కార్యక్రమాల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గిరిజన నాయకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారులతో అభిమన్యురెడ్డి

## మానవత్వంతో చేరదీసిన గిరిజనులు..

### స్నానం, కొత్తబట్టలు వేయించి కుటుంబ సభ్యులకు అప్పగింత

**రాజాపూర్,మే 22 ప్రభాతవార్త :** మతిస్థిమితం కోల్పోయి తాను ఎక్కడ ఉన్నాను ఎక్కడికి వెళ్తున్నానో తెలియని పరిస్థితుల్లో ఉన్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తిని గిరిజన నాయకులు చేరదీసిన సంఘటన రాజాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం మద్రాసు తండాకు చెందిన సర్దార్ అలియస్ శ్రీనునాయక్ అనే గిరిజన యువకుడు మతి స్థిమితం కోల్పోయి గత రెండు నెలల క్రితం ఖమ్మం నుండి కాలినడకన బిక్షాటన చేసుకుంటూ రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకోవడంతో బుధవారం అతన్ని గమనించి డీఎస్సీ 2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, మరికొందరు గిరిజన నాయకులు చేరదీశారు. మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తితో శ్రీనివాస్ నాయక్ మాట్లాడి అతని గ్రామం జిల్లా గురించి వివరాలు తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లా అని తెలియడంతో ఖమ్మం ప్రాంతంలో ఉన్న అతని మిత్రులకు అతని ఫొటోలు పెట్టి వివరాలు సేకరించారు. దీంతో మతిస్థిమితం కోల్పోయిన తమ్ముడు అతన్ని గుర్తుపట్టి తాను నా సోదరుడు అని, ఇంటికి తీసుకువెళ్లేందుకు తాము వస్తున్నామని చెప్పడంతో శ్రీనునాయక్, మరికొందరు గిరిజన నాయకులు ఆ వ్యక్తికి స్నానం, కటింగ్, గడ్డం తీయించి కొత్త దుస్తులు తొడిగించారు. అనంతరం వారు వెళ్లేందుకు బస్సు ఛార్జీలు కూడా సమకూర్చారు. మతిస్థిమితం లేని తన అన్నకోసం గాలిస్తుండగా రాజాపూర్ మండల కేంద్రంలో మానవత్వంతో చేరదీసిన గిరిన నాయకులకు ఈసందర్భంగా అతని సోదరుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎలాంటి డబ్బులు తీసుకోకుండా మతి స్థిమితం లేని వ్యక్తికి కటింగ్, గడ్డం చేసేందుకు ముందుకు వచ్చిన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మంగలి శ్రీహరిని పలువురు అభినందించారు. యువకుడిని చేరదీసిన మోత్కులకుంట తండా మాజీ సర్పంచ్ రవినాయక్, లక్ష్మణ్ నాయక్, జగన్‌నాయక్, శ్రీకాంత్ నాయక్, వెంకట్‌నాయక్, మరికొంతమంది గిరిజన నాయకులకు ఈ సందర్భంగా మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి సోదరుడు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మతిస్థిమితం లేని యువకున్ని చేరదీసిన తండావాసులు

యువకున్ని కుటుంబ సభ్యులకు అప్పగించిన దృశ్యం

## సామాజిక ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు సిఐటియూ..

**గద్వాల ప్రతినిధి మే 22 ప్రభాతవార్త :** సామాజిక ఉద్యమాల కార్మిక వర్గంగా సంపూర్ణ మద్దతును ఇస్తామని, సిఐటియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వి నరసింహ అన్నారు. బుధవారం స్థానిక సిఐటియూ జిల్లా కార్యాలయంలో దళితుల ఉద్యమానికి సహకారంగా 6800 రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు కార్మిక వర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. వివిక్ష , అంటరానితనానికి, వ్యతిరేకంగా దళితులు చేసే ప్రతి పోరాటం , ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ సామాజిక ఆర్థిక సమానతలు రూపుమాపడానికి , రాజ్యాంగ పరిరక్షణ కోసం దళితుల అభ్యున్నతి కోసం అంతరాలు లేని సమాజం కోసం కేవీపీఎస్ చేసే పోరాటాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జి రాజు జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి మాట్లాడుతూ, సామాజికంగా ఆర్థికంగా అణచి వేయబడిన దళిత జాతి కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. తమ సామాజిక ఉద్యమాలకు మద్దతుగా నిలబడటమే గాక తమకు హార్థిక, ఆర్థిక సహకారాన్ని అందించి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కార్మిక వర్గానికి , సిఐటియూ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

మద్దతు తెలుపుతున్న సిఐటియూ నాయకులు

## మరణించిన పోలీసు కుటుంబానికి చెక్ అందజేసిన జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి మే 22 ప్రభాతవార్త :** అనారోగ్యం కారణంగా మరణిం చిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఇన్సిడెంటల్ చార్జెస్ క్రింద 10,000 రూపాయల చెక్ ను అందజేశారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ఈ సంవత్సరం జనవరి నెలలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఇన్సిడెంటల్ చార్జెస్ క్రింద 10,000/- రూపాయల చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళాల అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్ , సూపరింటెండెంట్ నాగేందర్ , హెడ్ కానిస్టేబుల్ భార్య రాజేశ్వరి పాల్గొన్నారు.

రాజేశ్వరికి చెక్కులు అందిస్తున్న ఎస్పీ రితిరాజ్

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెద్దమందడి మే 22 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి ,బలిజపల్లి జంట గ్రామాలకు చెందిన రంగాపురం మల్లేష్ కూతురు నందిని పుట్టు చీర కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారని నందినిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల జీవితాల్లో గుర్తిండిపోయే అంశాలను తల్లిదండ్రులు ఈ విధంగా నిర్వహించుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా ఘనపురం మండల సింగిల్ విండో డైరెక్టర్ యువ నాయకులు సాయిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బాలరాజు, ఐఎన్‌టీయుసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గిరిజా దేవి, సుభాష్ గౌడ్, రమేష్ గౌడ్,బాలరాజు, ఎల్లయ్య, చందశ్రేఖర్, మల్లేష్, యాదగిరి, రాములు, నాగరాజు, అంజి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

**ఉప్పునుంతల,మే 22 ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా గాంధీ విద్యాలయ స్పెషల్ ఆఫీసర్లకు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో గురువారం 9.30 గం.లకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రామారావు తెలిపారు. సమావేశంలో స్కూల్ యూనిఫామ్‌ల తయారీ కొరకు ఆయా గ్రామాల మహిళా సంఘాలతో ఒప్పందాలు చేసుకోవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ స్టాంపుతో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

**మద్దకల్ మే 22 ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా మద్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యే పూజలు జరిగాయి ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు పాల్గొని దేవాలయంలో పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు రవి శ్రవణ్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకార సేవ, మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరవింద రావు, నాగరాజు వర్మ చంద్రశేఖర రావు బాబురావు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల్ ప్రతినిధి ,మే 22 ప్రభాతవార్త :** గద్వాల్ ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి , కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి,దంపతుల వివాహం వారి వార్షికోత్సవ సందర్భంగా గుజరాత్ రాష్ట్రం లోని హిందూ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీ సోమనాథ్ జ్యోతిర్లింగాల , శివుడు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుని ఆశీస్సులు పొందడం జరిగింది .

## ఉచిత సరుకులు పంపిణీ

**అలంపూర్ మే 22 ప్రభాతవార్త :** ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామంలో గానూ ఫౌండేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ , ఆహార భద్రత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలువురికి ఉచిత నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే విజేయుడు బుధవారం పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు చల్లా గిరిధర్ రెడ్డి గామా ఫౌండేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ సీఈఓ రాజశేఖర్ విజయ్ కుమార్

## క్రీడాకారులకు క్రికెట్ సామగ్రి అందజేత

**కొత్తకోట మే 22 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం ముమ్మల పల్లి గ్రామంలో జూనియర్ క్రికెట్ క్రీడాకారులకు బిజెపి మండల నాయకులు వాకిటి రాజమౌలి క్రికెట్ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గ్రామంలో యువకులు కలిసి మెలిసి క్రికెట్ ఆడి గ్రామానికి ఎన్నో బహుమతులు గెలిచి తీసుకురావాలని కోరారు. యువకులు క్రీడాలో రానించాలని ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉత్తేజం వస్తుందని తెలపారు. అలాగే క్రీడాలు ఆడడం వల్ల మానసిక వత్తిళ్ళు తగ్గుతాయని చెప్పారు. క్రీడాలతో పాటు చదువు పట్ల శ్రద్ధ ఉంచి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వైతాళికుడు ఎం.వి.భాగ్యరెడ్డివర్మ జయంతి

భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకల్లో కలెక్టర్, అధికారులు, సిబ్బంది

భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 22 ప్రభాతవార్త :** దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు సమీకృత కలెక్టరేట్‌లోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారికంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శమైన ఆయన జీవితాన్ని, ఆయన చేసిన సేవలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వి.వి. రవికుమార్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐ 20 సినిమా పోస్టర్ ఆవిష్కరణ...

ఐ 20 సినిమా పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మే 22 ప్రభాతవార్త:** ఒక సినిమాను నిర్మించాలంటే పగలు, రాత్రి తేడా లేకుండా పాత్రలో విలీనమై డైరెక్టర్, నిర్మాత, హీరో హీరోయిన్లు, ఆర్టిస్టులు కష్టపడి ఒక సినిమాను నిర్మిస్తారని, వారు పడ్డ కష్టాన్ని మర్చిపోవాలంటే మన చెప్పట్లే కళాకారులకు ప్రొత్సాహాన్ని ఇస్తుందని బీజేపీ నాయకులు భరత్‌ప్రసాద్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఐ20 సినిమా పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా భరత్‌ప్రసాద్ హాజరై మాట్లాడారు. వనపర్తి జిల్లాలో జరిగిన సంఘటనలు కథగా తీసుకొని సినిమాలు నిర్మించినందుకు డైరెక్టర్, నిర్మాతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సినిమాలో నటించిన వారందరు జిల్లా కళాకారులు కావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మన ప్రాంత కళాకారులకు మనం గుర్తించి సినీ పరిశ్రమలో వారికి మంచి అవకాశాలు కల్పిస్తున్న జంగిటి రాజేష్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హీరో సూర్యరాజ్, సుహానా, డైరెక్టర్ సూరి రవీందర్, నిర్మాత మహేందర్, లిరిక్ రైటర్ దేవేందర్, ప్రొడ్యూసర్ నరేందర్‌రెడ్డి, లాలుయాదవ్, నాగర్‌కర్నూల్ సినీ కళాకారులు తదితరులు ఉన్నారు.

## అధికారుల ఆకస్మిక తనిఖీలు

**- మార్ట్స్, మార్కెట్లలో ఎక్స్‌పైరీ వస్తువుల గుర్తింపు**

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే22, ప్రభాతవార్త:** కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లాలోని పలు పెట్రోల్ బంక్‌లపై, పలు కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లపై లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో కన్స్యూమర్ రైట్స్,కొలతల అధికారులు తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని విశాల్ మార్ట్, యష్మి, మెగా సూపర్ మార్కెట్లలో తనిఖీ చేసి నాసిరకమైన ప్లాస్టిక్ కవర్లలో గడువు తీరిన వస్తువులను గుర్తించారు. స్టోర్లలో ప్యాకేజీలపై ముద్రించాల్సిన మ్యానుఫ్యాక్చరింగ్ అడ్రస్, నెట్ క్వాంటిటీ, ఎమ్మార్పీ, తయారు తేదీ కన్స్యూమర్ కేర్ నెంబర్, అడ్రస్, లాంటి వివరాలు లేని వస్తువులను గుర్తించి కేసు నమోదుచేశారు. గ్రోసరీకి చెందిన ఎక్స్‌పైరీ గూడ్స్‌ను గుర్తించి శాంపిళ్లు సేకరించారు. వినియోగదారులు తీసుకునే ప్రతి వస్తువును ఒకటికి రెండుసార్లు చూసి నాసిరకాన్ని గుర్తించాలని, తప్పకుండా ఎక్స్‌పైరీ తేదీని చూసుకోవాలన్నారు. తనిఖీల్లో కొలతల ఆఫీసర్ రామకృష్ణ, డిస్టిక్ ప్రెసిడెంట్ బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ చందు, శ్రీనివాసులు,ఎస్ నాగరాజు ఉన్నారు.

# జీవ వైవిధ్య సంరక్షణ అందరి బాధ్యత..

**ప్రిన్సిపాల్, డా.అప్పియ చిన్నమ్మ**

**ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సన్మానం**

**డా.బిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జీవ వైవిధ్య దినోత్సవం**

విద్యార్థులతో జీవ వైవిధ్య ర్యాలీ దృశ్యం

బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 22 ప్రభాతవార్త :** జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డా.బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ అన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ జీవ వైవిధ్య మండలి, డా.బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ, పిజి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సంస్కార్ ఎడ్యుకేషన్ స్కూల్ నుండి తెలంగాణ బొటానికల్ గార్డెన్ వరకు విద్యార్థులతో జీవ వైవిధ్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. గార్డెన్‌లోని వివిధ విభాగాలను గార్డెన్ సమన్వయకర్త డా. సదిశివయ్య వివరించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు ఎలా నాటాలి, విత్తనాలు ఎలా నాటారు అని ప్రాక్టికల్‌గా చేసి చూపించిన తర్వాత విద్యార్థులే మోదుగ విత్తనాలు నాటారు. అనంతరం కళాశాలలోని జీవ వైవిధ్య పరిశోదనా, విద్యా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ అప్పియ చిన్నమ్మ అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసం చేసిన చిన్నమ్మ జీవవైవిధ్య సంరక్షణ మనందరి బాధ్యత అని వక్కాణించారు. అందులో భాగంగానే కళాశాలలో ప్రకృతి పరిరక్షణకు కావలసిన అన్ని పనులు చేస్తున్నామని అందులో భాగంగా గార్డెన్ అభివృద్ధి, పాముల సంరక్షణ చేపడుతున్నామన్నారు. సమావేశ సమన్వయకర్త డా. సదాశివయ్య మాట్లాడుతూ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సర థీమ్ అయిన ప్రణాళికలో భాగం అవుదాం అనే అంశంలో అందరూ ప్రణాళికలో భాగం కావాలన్నారు. జీవ వైవిధ్య సంరక్షణలో ప్రకృతి వ్యవసాయం కూడా భాగమేనని తద్వారా జీవ వైవిధ్య సంరక్షణ జరిగినట్టే అన్నారు. మానవుని అత్యాశ వల్ల జీవవైవిధ్యము నష్టపోతున్నదని అన్నారు. చాలా వేగంగా జీవులు అంతరించిపోతున్నాయన్నారు. వాటిని అంతరించకుండా కాపాడాలంటే ప్రతి ఒక్కరు ప్రణాళికలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించారు. జడ్చర్లలో నర్సరీ నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ కుక్కను పెంచినా మొక్కను పెంచినా విశ్వాసంతో ఉండి మానవాళి రక్షణకు ఉపయోగపడతాయన్నారు. మరో రైతు బాద్మి రవిశంకర్ మాట్లాడుతూ విదేశీ సంస్కృతి వల్ల దేశీయ పద్ధతులను మరిచిపోయి లేని రోగాలను కొని తెచ్చుకుంటున్నామన్నారు. ముచ్చర్ల కృష్ణయ్య మాట్లాడుతూ గోసంరక్షణ వల్ల ప్రకృతి వ్యవసాయం చేయవచ్చన్నారు. మహిళా రైతు మంగమ్మ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వల్ల ఆరోగ్యం వనకూరుతుందన్నారు. హర్యానాయక్ ఎద్దుల గానుగ ద్వారా తయారు చేసే నూనెను ఉపయోగించడం వల్ల అనారోగ్య సమస్యలు రావన్నారు. అనంతరం సంస్కార్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృతత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కృష్ణారెడ్డి, రవిశంకర్, కృష్ణయ్య, హర్యానాయక్, మంగమ్మలను ఘనంగా పుష్పగుచ్చం, మెమెంటోతో సత్కరించారు. సర్ప అవగాహన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు పాముల పట్ల అవగాహన కలగజేశారు. అదే విధంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గార్డెన్‌లో సీతా అశోక మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్కార్ ఎడ్యుకేషన్ టీచర్‌లు సందీప్, రాధిక, పరిశోధక విద్యార్థి రమాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాహుల్, మనీషా, అంకిత, లక్ష్మి, నవనీత్ పాల్గొన్నారు.

బహుమతులు అందించి సన్మానిస్తున్న దృశ్యం

# నీటి ఎద్దడి రానీయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ పరిధిలో చేపడుతున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, సిసి రోడ్లు, వాటి మంజూరు తదితర అంశాలపై ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**అధికారులు పారదర్శకంగా పని చేయాలి : ఎంపి రాములు**

మండలంలో పని చేస్తున్న అధికారులు పారదర్శకంగా పని చేయాలని, పేద ప్రజలను ఆదుకునే లక్ష్యంతో ప్రభుత్వం పని చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు సూచించారు. మండల సర్వసభ్య సమావేశంలో అధికారంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు అందజేయాలని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి వనరులు కల్పించాలని అధికారులకు సూచించారు. మండలంలో తాగు, సాగునీటి వనరులకు ఆసరాగా ఉన్న దుందుభి వాగు నుండి తరలిస్తున్న ఇసుకను నియంత్రించే చర్యలు చేపట్టాలని తహసిల్దార్ శ్రీకాంత్‌కు సూచించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు వస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని, ఇకనుంచి మండల స్థాయి అధికారులతో పాటు డివిజన్ స్థాయి అధికారులు సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. మండలంలో కొత్త గ్రామ పంచాయతీ పరిధిలో రేషన్ షాపుల నియామకం పట్ల రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్య తీసుకోవాలని ఎంపి రాములు సూచించారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగిన సరిదిద్దుకుని గ్రామాలే అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనులు చేయాలని ఆయన సలహా ఇచ్చారు. సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, జడ్పీటిసి అనంతప్రతాప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ హేమలత, తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, మండల వ్యవసాయ అధికారిణి గద్వాల సునిత, వైద్యాధికారులు డా.బిక్కులాల్, డా. నందిని, పశువైద్యాధికారి డా. నరెందర్,ఏఈలు సందీప్‌రెడ్డి, సాయికృష్ణ, అమర్‌సింగ్, ఈజీఎస్ ఏపిఓ సుదర్శన్‌గౌడ్, ఐకెపి ఎపిఎం సైదులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత, బిపాషా, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..

**అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**

పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,మే 22 ప్రభాతవార్త :** పాఠశాలల ప్రారంభానికి ముందే ఆయా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులకు సూచించారు. బుధవారం నెల్లికొండి, పెద్ద వడ్డేమాన్, దమగ్నాపూర్ గ్రామాలలోని అమ్మ ఆదర్శ పాఠశాలలోని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. పాఠశాలలోని అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికీ ప్రారంభం కాని పాఠశాలలో పనులను ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలలో చేపట్టిన పనులకు గాను వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు గాను 97 లక్షలు మంజూరు కాగా దీనికి గాను 25 శాతం నిధులు విడుదలయ్యాయని అధికారులు తెలిపారు. ఆయన వెంట ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఏపిఎం విష్ణుచారి ఉన్నారు.

## పాలిసెట్ పరీక్షకు నిమిషం ఆలస్యమైన అనుమతి నిరాకరణ...

**- నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో 6 పరీక్ష కేంద్రాలు...**

**- హాజరు కానున్న 2365 మంది విద్యార్థులు**

**- ప్రిన్సిపల్ ఖమ్మన్ షాజహాన్..**

ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రధానాచార్యులు కమర్‌షాజహాన్ సుల్తానా

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మే 22 ప్రభాతవార్త:**పాలీసెట్ పరీక్షకు ఒక నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతి ఇవ్వబోమని, పరీక్ష రాసే విద్యార్థులు 30 నిముషాల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, జిల్లా కేంద్రంలో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 2365 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని అంబేద్కర్ డిగ్రీ ఓపెన్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఖమ్మన్ షాజహాన్ అన్నారు. తెలంగాణలోని పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష ఈ నెల 24న శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రధానాచార్యులు కమర్‌షాజహాన్ సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2365 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, వారి కోసం జిల్లా కేంద్రంలో 6 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆమె తెలిపారు.

## ఉపాధి హామీ పనికి వెళ్లిన వ్యక్తి మృతి

**రేవల్లి మే 22 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని కేశంపేట గ్రామానికి చెందిన కొములయ్య 55 రోజువారీగా కేశంపేట గ్రామ శివారులోని ఉపాధి హామీ పనుల నిమిత్తం వెళ్లాడు. 11.50 నిమిషాలకు అతను గుండెపోటుతో నేలపై పడిపోయాడు. గమనించిన కూలీలు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యులు పరీక్షలు నిర్వహించి చనిపోయాడని నిర్ధారించారు. బాధితునికి భార్య లక్ష్మమ్మ ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారున్నట్లు స్థానికులు తెలిపారు.

## క్రికెట్ శిక్షణ కోసం మ్యాట్ వితరణ...

**కల్వకుర్తి, మే 22 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియం మైదానంలో క్రీడాకారులు శిక్షణ కోసం మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మ్యాట్ వితరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రొత్సహించేందుకు మిత్ర ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, నరేష్, రవూఫ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు ఆహ్వానం...

**కల్వకుర్తి, మే 22 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2024-25 సంవత్సరానికి ధరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపల్ లక్ష్మణస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు ఐటీఐలో ఉన్న కోర్సులో కోపా, డ్రాఫ్ట్‌మెన్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డ్రెస్ మేకింగ్, సోలార్ టెక్నీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, 14 సంవత్సరాలు పైబడిన ఆసక్తి గల అర్హత ఉన్న విద్యార్థులు వచ్చే నెల జూన్ 10వ తేదీ లోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌స్వామి పేర్కొన్నారు.

## భక్తి ద్వారానే ముక్తి లభిస్తోంది...

**-ఘనంగా లక్ష్మినర్సింహ్మస్వామి కళ్యాణోత్సవం**

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 22 ప్రభాతవార్త:**భక్తి ద్వారానే ముక్తి లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో కొలువు దీరిన స్వయంభూ శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మినర్సింహ్మ స్వామి మన మండలం కొలువు దీరడం ఎంతో పుణ్యఫలంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

**మిడ్జిల్,మే 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా ప్రజలు విపరీతమైన కాళ్ల నొప్పులు జ్వరము నడవలేకపోవడం అంటే లక్షణాలతో బాధపడుతున్న విషయంపై మిడ్జిల్ గ్రామం బండ్లగడ్డ ఏరియాలో జిల్లా వైద్యాధికారి డా. కృష్ణ ఆదేశాల మేరకు జిల్లా వ్యాధుల నిఘాధికారి డా. శశికాంత్, జిల్లా మలేరియా అధికారి డా. భాస్కర్‌నాయక్ వారి టీంతో బుధవారం మిడ్జిల్ గ్రామంలో సర్వే నిర్వహించారు.రోగుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్యం గూర్చి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాధులు నిఘా అధికారి డా. శశికాంత్, జిల్లా మలేరియా అధికారి డా.భాస్కర్ నాయక్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ప్రతిరోజు సర్వే చేస్తూ ఎప్పటికప్పుడు జ్వరాలు వచ్చిన వారికి మందులు ఇవ్వాలని తగు జాగ్రత్తలు వారికి సూచించాలని ప్రతి ఇండ్లలో ఇండోర్ స్ప్రే చేయించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా గ్రామ సెక్రెటరీ గ్రామంలో చెత్తను ములుగు నిల్వ ఉన్న కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఏరియా ప్యాకింగ్ చేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే తగు చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శివకాంత్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప, శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ, మడలేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ రావు

చిన్నకోడూరులో బీరప్ప ఉత్సవాలలో పాల్గొన్న హరీష్‌రావును సన్మానిస్తున్న కుర్మ సంఘం ప్రతినిధులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న బీరప్ప, మడలేశ్వరస్వామి, పోచమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలలో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని శ్రీ బీరప్ప దేవాలయ ఉత్సవాలలో అయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావును కుర్మ సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అలాగే మాచాపూర్‌లో జరుగుతున్న మడలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో నిర్వహిస్తున్న పోచమ్మ తల్లి ఉత్సవాలలో, సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్‌లో నిర్వఇంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కూర మాణ్యికరెడ్డి, మారెడ్డి రవీందర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, రాధాకృష్ణశర్మ, కొండం రవీందర్‌రెడ్డి, జంగటి శ్రీనివాస్, కీసర పాపయ్య, అయా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వరుడికి రూ.27లక్షల కానుకలు

కేతకి ఆలయంలో ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, మే 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటూ దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ కేతకి సంగమేశ్వరుడి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా భక్తులు సమర్పించుకున్న (67 రోజులు) హుండీలను లెక్కించగా భక్తులు స్వామి వారికి 26లక్షల 53వేల 240 రూపాయలు సమర్పించుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఆలయ ఈఓ శశిధర్‌లు తెలిపారు ఆలయ హుండీని కామారెడ్డి జిల్లా రాజరాజేశ్వర సేవ సమితి బాధ్యులు పోలీసు అధికారుల నిఘా నీడలో లెక్కించారు.

## గెస్ట్ టీచర్ల కొరకు దరఖాస్తులు చేసుకోండి

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** జహీరాబాద్ మండలంలోని హోతి(కే) (బాలికల), మునిపల్లి మండలంలోని లింగంపల్లి (బాలుర) గ్రామాల్లోని గురుకుల పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు పాఠాలు భోదించేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ, సురభి చైతన్యలు తెలిపారు. కళాశాల స్థాయిలో గణితం, భౌతిక, రసాయన, జంతు, వృక్ష శాస్త్రాలు, పాఠశాల స్థాయిలో తెలుగు, సంస్కృతం, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘీక శాస్త్రం విషయాలను బోధించేందుకు ఆసక్తి గల అర్హులైన వారు జూన్ 2వ తారీఖున హోతి(కే) పాఠశాలకు ఉదయం 1 గంటల వరకు చేరుకోవాలన్నారు. జూన్ 2న పాఠశాలకు చేరుకున్న వారి డెమోలు తీసుకుంటామన్నారు. పాఠశాలకు చేరుకునే వారు రిలివెంట్ సర్టిఫికెట్లు తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా ఎంపికైన వారు 20 24-25 విద్యా సంవత్సరం మొత్తం విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉంటుందన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**-మాజీ మంత్రి హరీష్‌రావు**

**నంగునూర్, మే 22, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కార్యకర్తకు బీమా సదుపాయం కల్పించిందని..పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రమాద బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూర్ మండల కేంద్రానికి చెందిన కోట యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోవడంతో బాధిత కుటుంబానికి రూ. 2లక్షల బీమా చెక్కును అందించారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటీ వరకు 48 మంది బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున రూ.96 లక్షలు మంజూరు వచ్చినట్లు తెలిపారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలువడానికి ఈ బీమా సదుపాయం కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కోల రమేష్‌గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి, లింగంగౌడ్, జాప శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి

**-పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ సురేశ్ సూచన**

న్యాల్‌కల్‌లో పంచాయితీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపిడిఓ సురేశ్

**న్యాల్‌కల్, మే 22, ప్రభాతవార్త:** గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పంచాయితీ కార్యదర్శులు తమ వంతు చర్యలు తీసుకోవాలని మండల ఇంచార్జి ఎంపిడిఓ సురేశ్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సురేశ్ మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న డంపింగ్ యార్డు, పల్లె ప్రగతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, నర్సరీల నిర్వాహణపై అధికారులు ప్రత్యేకంగా పరిశీలించనున్నారని, అందుకు పంచాయితీ కార్యదర్శులు పల్లె ప్రగతి కార్యక్రమాలు సజావుగా సాగేలా తమ వంతు చర్యలు తీసుకోవాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున మొక్కల పెంప కంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ రంగారావు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎంహెచ్‌వో శ్రీరామ్**

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్‌వో శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**కొమురవెల్లి, మే 22, ప్రభాతవార్త:**
కొమురవెల్లి మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాదూరి రవీందర్‌లు డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండల కేంద్రంలో బుధవారం గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రాంసాగర్, ఐనాపూర్, గౌరాయిపల్లి, పోసాన్‌పల్లి, కొమురవెల్లి, తపాస్‌పల్లి, మర్రిముచ్చాల, కిష్టంపేట గ్రామాలలో పంచాయతీ ఉద్యోగుల, కార్మికులకు గత 5 నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. ఉద్యోగ, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాలు చేతులకీ గ్లౌజులు, నూనె, సబ్బు రెండు జతల బట్టలు ఇవ్వాలన్నారు. అనంతరం ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తాదూరి రాజలింగం, సాయిలు, మల్లేశం, పుష్ప, పద్మ, యాదగిరి, కనకరాజు, కనకయ్య, భానురాజు, కనకయ్య, నీరటి లక్ష్మయ్య, అర్. నర్సింలు, కళ కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్యే

ర్యాకల్‌లో కొనుగోలు కేంద్రాన్ని తనఖీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, మే 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ర్యాకల్ గ్రామంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాపూర్‌లో సొసైటీ కార్యాలయం ఉన్నా సొసైటీకి కొనుగోలు అనుమత ఇవ్వకుండా సంజీవరావు పేట సొసైటీఅకి ఇచ్చారన్నారు. గంగాపూర్ సొసైటీకి సైతం కొనుగోలు చేసుకునే అవకాశం ఇచ్చిఉంటే బాగుండేదన్నారు. జొన్న కొనుగోలు కేంద్రం ద్వార రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసి 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. మంగళవారం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని ప్రకటించగానే జంకిన ప్రభుత్వం హుటాహుటిన రాత్రికి రాత్రి కేంనరదాలను ప్రారంభించామని ఫోటోలు పెట్టుకున్నారు కాని కేంద్రాలకు ఎలాంటి ఆదేశాలు రాలేదని విచారం వ్యక్తం చేశారు. రైతుల నుంచి వెంటనే జొన్నలను కొనుగోలు చేయకుంటే తిరిగి ధర్నాలు తప్పవని హెచ్చరించారు. తడిసిన వరి ధాన్యాన్ని సైతం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ అంజన్న, నాయకులు గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, పండరి, తుకారాం, సాయిలు, కృష్ణ, నర్సింలు, దశరథ్, జ్ఞానేశ్వర్, విఠల్, మంగలి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

**-మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్**

**నర్సాపూర్ మే, 22. ప్రభాతవార్త :** వృద్ధాశ్రమాలలో ఇటువంటి ఉచిత వైద్యశిభిరాలను నిర్వహించడం అబినందనీయమని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. బుదవారం నర్సాపూర్‌లోని విజన్ వృద్ధాశ్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు అభర్ణ అధ్వర్యంలో సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈఉచిత వైద్య శిభిరానికి ముఖ్య అతిథిగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ హాజరుకాగా ఈవిజన్ వృద్ధాశ్రమంలో నున్న వృద్ధులకు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ముఖ్యఅతిథి మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఈ వృద్ధాశ్రమంలో వయస్సురిత్యా ఏదో ఒక అనారోగ్యానిరి గురవుతారని అన్నారు. ఈమేరకు విజన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, మహిళలకు ఎలాంటి అనారోగ్యం కలుగకుండా ముందె ఇలాంటి ఉచిత వైద్యశిభిరాలను నిర్వహిస్తే వారికి ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. మహిళలలకు సేవ చేయడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితులపై శ్రద్ధ వహించి వైద్య పరీక్షలు చేయించడం గమనార్హం, ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అభర్ణను మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అబినందించారు. అదేవి దంగా సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యబృందం ఉచిత వైద్య శిభిరం నిర్వహించినందులకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజన్ వృద్ధాశ్రమ నిర్వా హకురాలు అభర్ణ, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యలు తదితరులు పాల్గొన్నారు.

## 24న నత్నాయపల్లి వ్యవసాయ పరిశోదన స్థానంలో విత్తన మేళా

**-నత్నాయపల్లి వ్యయసాయ పరిశోదన స్థానం ప్రదాన శాస్రవేత్త శోభరాణి**

**నర్సాపూర్ మే, 22. ప్రభాతవార్త :** ఈ నెల 24 న నత్నాయపల్లి వ్యయసాయ పరిశోదన స్థానంలో విత్తనమేళా నిర్వహించడం జరుగుతుందని ఈ విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నత్నాయపల్లి వ్యయసాయ పరిశోదన స్థానం ప్రదాన శాస్రవేత్త టి. శోభరాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలన్నఉద్దేశ్యంతో నత్నాయపల్లిలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవిత్తమేళా కార్యక్రమంలో వరి పంటలకు సంబందించిన నాణ్యమైన విత్తన రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు రైతులకు పంటల సమగ్ర సమాచారం గురించి వ్యయసాయ శాస్రవేత్తలు అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ మేరకు నత్నాయపల్లి వ్యయసాయ పరిశోదన స్థానం లో అందుబాటులో ఉన్న వివిధ వరి రకాల పంటల విత్తనాలు కెఎన్ఎం 1638 వరి రకం బ్యాగ్ సైజ్ 20 కిలోల విత్తనం ధరకిలోకు 48రూపాయిలు మొత్తం బ్యాగ్ ధర 960 రూపాయిలు, జెజిఎల్ 24423 అనే దొడ్డు వరి రకం 25 కిలోల బ్యాగు ధర 1100 ల రూపాయిలు, కెఎన్ఎం 118 అనె దోడ్డు వరి రకం 25 కిలోల బ్యాగు ధర 1100 ల రూపాయిలు అని తెలిపారు. ఈ మేరకు ఆసక్తి గల రైతులు 24 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నత్నాయపల్లి వ్యయసాయ పరిశోదన స్థానం లో జరిగే విత్తన మేళాకు హాజరై నాణ్యమైన వరి విత్తనాలను తీసుకొని ఈ విత్తన మేళాను విజయవంతం చేయాలని నత్నాయపల్లి వ్యయసాయ పరిశోదన స్థానం ప్రదాన శాస్రవేత్త టి. శోభరాణి కోరారు.

## కొమురవెల్లి పోలీసు స్టేషన్ ఎదుట ఎస్ఐ నాగరాజు మొదటి భార్య ఆందోళన

**కొమురవెల్లి, మే 22, ప్రభాతవార్త :** కొమురవెల్లి పోలీసు స్టేషన్ ఎస్ఐ నాగరాజు మొదటి భార్య మానస కొమురవెల్లి పోలీసు స్టేషన్ ఎదురుగా కుటుంబ సభ్యులతో మంగళవారం రాత్రి ధర్నా నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ఐ నాగరాజుకు కరీంనగర్‌కు చెందిన మానసతో గత 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరి సంతానం గత కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు మొదలు కావడంతో ఇద్దరి కుమారులను తీసుకొని కలిసి కొమురవెల్లి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తు అక్కడే ఉంటున్నారు. ఎస్ఐ నాగరాజు ఎవరికి తెలియకుండా మొదటి భార్యతో విడాకులు తీసుకోకుండా రెండో భార్యతో కలిసి ఉంటున్నాడని రెండో భార్య వలన తన కుమారులకు ప్రాణహాని ఉందని గత రెండు నెలల నుంచి పిల్లలతో ఫోన్ ద్వారా కలవనివ్వడం లేదని తెలిపారు. ఎలాగైనా తన పిల్లలను తనకు అప్పజెపి పై అధికారులు ఎస్ఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని అమె కోరారు. ప్రస్తుతం ఎస్ఐ నాగరాజు లీవ్‌లో ఉన్నట్లు తెలిసింది.

## నంబర్ ప్లేట్ లేకుంటే సీజ్ చేస్తాం : డిఎస్‌పి

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రోడ్డుపై తిరిగే వాహనాలకు నంబర్ ప్లేట్‌లు లేకుంటే సీజ్ చేస్తామని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం పట్టణంలో పస్తాపూర్ కమాన్ వద్ద పోలీసులతో కలిసి డిఎస్‌పి వాహనాలను తనిఖీ చేశారు. నంబరన ప్లేట్‌లు లేని 28వాహనాలను సీజ్ చేశారు. 130వాహనాల చోదకులకు 39వేల 105 రూపాయల జరిమాన విధించారు. వాహనాలపై ఉన్న పెండిగ్ చలాన్‌లను వసూలు చేశారు. వాహన చోదకులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ తమ వాహనాలకు సంబంధించిన దృవపత్రాలను అందుబాటులో పెట్టుకుని వాహనాలను తోలాలన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్, రూరల్, చిరాగ్‌పల్లి ఎస్ఐలు లక్ష్మరెడ్డి, ప్రసాద్‌రావు, నరేశ్, ఆయా పోలీసు ఠాణాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

**-ఆకట్టుకున్న ఎడ్ల బండ్ల ఊరేగింపు**

**అల్లాదుర్గం, మే 22, ప్రభాతవార్త:** మండలంలోని గడిపెద్దాపూర్‌లో శ్రీ మల్లికార్జునస్వామి వారి జాతర ఉత్సవాలను నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎడ్ల బండ్లను అందంగా ముస్తాము చేసి గ్రామంలోని పురవీధుల గుండా ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టూ బండ్లతో ప్రదక్షణలు చేసి ఊరేగించారు. ఉత్సవాలను తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామాలతో పాటు వట్‌పల్లి, టేక్మాల్ తదితర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎడ్ల బండ్ల ముందు పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు, యువకుల కేరింతలతో సందడిగా మారింది. మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ తల్లికి గోవింద నామ స్మరణతో భక్తులు పునీతులయ్యారు. ఉత్సవాలు ప్రశాంతంగా సాగేలా ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తన సిబ్బందితో తగు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ సర్కార్

**చిన్నశంకరంపేట, మే22, ప్రభాతవార్త:** ఎన్నికల హామిలు అమలు చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల యువత ప్రధాన కార్యదర్శి అత్తెల్లి నాగరాజు విమర్శించారు. బుధవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ వరి పంటకు రూ. 500 లను బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ ఇస్తామనడం సరైన పద్ధతి కాదన్నారు. రైతులు కష్టించి పండించిన పంటకు మద్దతు ధర రూ.500 బోనస్ ఇవ్వలేని ప్రభుత్వం రైతు రుణమాఫీ ఎలా చేస్తుందని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం రైతులు, కౌలు రైతులకు 15వేల సాయం, వ్యవసాయ కూలిలకు రూ.12వేల ఇస్తామన్నారని, ఇప్పటికి ఆ విషయంలో స్పష్టత లేదన్నారు. ఓట్ల నాడు ఒక మాట, నేడు మరో మాట చెప్పడమే కాంగ్రెస్ పార్టీ నైజం అని విమర్శించారు. నిరుద్యోగులకు టెట్ విషయంలో జిల్లాలకు సంబంధం లేకుండా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో చాలమంది అభ్యర్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎనగండ్ల సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

**-మాజీ ఉప సర్పంచ్ బాబు**

**కొల్చారం, మే22 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామ పంచాయితీ సర్పంచి, ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని మాజీ ఉప సర్పంచి ఊశన్నగారి బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచి బాబు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి గత 40 సంవత్సరాలుగా నేటి వరకు గ్రామంలో ఎస్సీ సర్పంచి గానీ, ఎంపీటీసీ గానీ లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఓసీలు, బీసీలు, ఇతరులు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా పదవులు చేపట్టడం జరిగిందన్నారు. జూన్‌లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎనగండ్ల గ్రామ పంచాయితీ సర్పంచి, ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని అన్నారు.

## వరి ధాన్యానికి రూ.500 బోనస్ రైతులకు ఇవ్వాలి

**-మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్**

**పెద్దశంకరంపేట, మే22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులు పండించిన వరి ధాన్యానికి వెంటనే రూ.500 బోనస్ చెల్లించాలని మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. బుధవారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు పండించిన వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం హామీని విస్మరించి రైతులకు మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచులు అశోక్, సుధాకర్, నాయకులు శ్రీశైలం, వెంకటయ్య, కురుమ దేవయ్య, మంగలి కృష్ణ, గుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శెట్టిపల్లి కలాన్, ఉప్పులింగాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్‌ల ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు దళారుల ను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. పలు రికార్డులను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**రైస్‌మిల్లులను సందర్శించిన తూప్రాన్ ఆర్డీవో...**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని రైస్‌మిల్లులను తూప్రాన్ ఆర్డీవో, తహశీల్దార్ తులసీరామ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నుండి వస్తున్న ధాన్యాన్ని నిలువ ఉంచిన ప్రదేశాలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు రైస్‌మిల్లుర్లు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ

**జగదేవ్‌పూర్, మే 22 (ప్రభాతవార్త):** రైతులకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పచ్చిరొట్ట ఎరువులను బుధవారం మండల వ్యవసాయాధికారి యు. వసంతరావు మండలకేంద్రంలోని డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలలో దిగుబడులు సాధించాలంటే కేవలం రసాయనిక ఎరువులతో దిగుబడులు రావని, పచ్చిరొట్ట ఎరువులు వాడినట్లయితే పంటలు ఎక్కువ దిగుబడి వస్తుందని అన్నారు. పచ్చిరొట్ట ఎరువుల వల్ల పంటలకు సూక్ష్మ మరియు స్థూల పోషకాలు అందించి చీడపీడల ఉధృతి నుండి తట్టుకునేలా భూసారం పెరుగుతుందని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులను ప్రభుత్వం 60 శాతం రాయితీపై జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. జనుము 40 కిలోల బస్తా రూ.1448, జీలుగ 30 కిలోల బస్తా రూ.1116 చెల్లించి రైతులు పొందవచ్చని, పచ్చిరొట్ట ఎరువులు కావాల్సిన రైతులు ముందుగా సంబంధిత రైతు వేదికలలో ఏఈఓలకు పట్టాదారు పాస్‌బుక్కు, ఆధార్‌కార్డు జిరాక్సు ప్రతులను అందించి విత్తనాల కూపన్‌లు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఖలీల్, డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకులు జిల్లా కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రికి నియోజకవ్గంలోని మోగడంపల్లి మండల పరిధిలోని మాడ్గి చౌరస్తాలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మాడ్గి గ్రామానికి చెందిన ఉప్పరి నగేష్ కూలి పనుల నిమిత్తం మన్నెక్కెల్లి గ్రామానికి వెళ్లి పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి తిరిగి వస్తున్న జహీరాబాద్ నుంచి ముంబాయి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురై అక్కడికి అక్కడే నగేష్ మృతి చెందాడన్నారు. మృతుడి భార్య ఉప్పరి అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

**-ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు...**

మంగళవారం రాత్రి సమయంలో మాడ్గి గ్రామ శివారులో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అసర్‌కు ఖాన్‌కు తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఆసర్ ఖాన్